తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి | పెద్దపల్లి | జగిత్యాల

ఆదివారం 17 ఆగష్టు 2025

పేజీలు : 8

# అనుక్షణం అప్రమత్తం

## నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి

## జలాల్పూర్ - బడాపహాడ్ మార్గంలో రాకపోకల నిలిపివేత



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 16 (జనంసాక్షి) :**
ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితిని స్వయంగా సమీక్షించారు. నిజామాబాద్ నగరం, బోధన్ పట్టణంలోని లోతట్టు ప్రాంతాలతో పాటు వర్ని మండలం జలాల్పూర్ తదితర ప్రాంతాలలో కలెక్టర్ పర్యటించారు. జలాల్పూర్ వద్ద లో లెవెల్ వంతెన పై నుంచి ప్రవహిస్తున్న వరద జలాలను పరిశీలించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా జలాల్పూర్ - బడాపహాడ్ మార్గంలో రాకపోకలను నిలిపి వేయించాలని అధికారులకు సూచించారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ ను దారి మళ్లించాలని అన్నారు. చెరువులు, కాల్వలు, కుంటలు, వాగులలోకి ఎవరు కూడా చేపల వేటకు, ఈత కోసం వెళ్లకుండా కట్టడి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధాన రహదారులపై నుండి వరద జలాలు ప్రవహిస్తున్న చోట ఇరువైపులా పోలీసు బందోబస్తు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం సంభవించడం, ప్రజలు, పశువులు వరదలో చిక్కుకోవడం వంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రెండు రోజుల పాటు జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసినందున, అధికారులు అందరూ తమతమ కార్యస్థానాలలో ఉంటూ పరిస్థితులను నిశితంగా పర్యవేక్షించాలని హితవు పలికారు. భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే, వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా సన్నద్ధమై ఉండాలన్నారు. కాగా, గోదావరి నదిలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతున్న దృష్ట్యా, శ్రీరాంసాగర్ పరీవాహక ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల కాపర్లు, గొర్ల కాపర్లు, చేపలు పట్టేవారు, రైతులు, సాధారణ ప్రజానీకం

మిగతా2లో



# చందుర్తి మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**చందుర్తి (జనం సాక్షి):**
చందుర్తి మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నారని ప్రభుత్వ విఫ్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఇందిరా మహిళా కింద మండల కేంద్రంలో తులసి గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు,విత్తనాల దుకాణాలను శనివారం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి ప్రారంభించారు.అనంతరం రైతు వేదికలో అర్హులైన 41 మంది లబ్దిదారులకు 14 లక్షల 07 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు ప్రయోజనాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు.. రైతులకు ఎరువులను ఫ్యాక్స్,ఆగ్రోస్ వంటి కేంద్రాల ద్వారా పంపిణీ చేశారని, ప్రజా ప్రభుత్వంలో ఐకేపీ సెంటర్ కు సంబంధించి మహిళ సంఘాల వారితో కూడా ఎరువుల దుకాణాలు ప్రారంభిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేసే ప్రభుత్వమేనని,ఆనాడు ముఖ్యమంత్రిగా

మిగతా2లో

# వర్షపు నీరు నిల్వకుండా చూడాలి

రానున్న 2 రోజులు

అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ పమేలా సత్పతి

నగరంలో పలు

ప్రాంతాలు పరిశీలన..

2



# ఆర్ఎఫ్ సిఎల్ లో జరుగుతున్న అక్రమాలపై సిబిఐకి ఫిర్యాదు చేస్తా..

- రైతులకు యూరియా కొరత సృష్టించేందుకు కేంద్రం కుట్రలు..
- అణుబాంబుల కింద బతుకుతున్నాం..
- తెలంగాణకు 50 శాతం యూరియా ఇవ్వవలసిందే..
- రసాయనాల శాఖమంత్రిని కలిసి సమస్యలపై విన్నపిస్తా...
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్..

9లో



# భరతమాత ముద్దుబిడ్డ వాజ్ పేయి

## వాజ్ పేయి బాటలో నడుస్తూ భారత్ ను "విశ్వగురు"గా తీర్చిదిద్దుతున్న మోదీ..

## కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్..

## వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన సంజయ్..



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 16 (జనంసాక్షి) :**
ప్రజాస్వామ్య ఫలాలను అట్టడుగునున్న పేద వాడి వరకు తీసుకెళ్లాలనే శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలను, సిద్ధాంతాలను తూ.చ. తప్పకుండా అమలు చేసిన గొప్ప నాయకుడు, మానవతావాది, భరతమాత ముద్దుబిడ్డ వాజ్ పేయి అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. స్వార్థ ప్రయోజనాల కోసం చిల్లర రాజకీయాలు చేస్తూ ప్రభుత్వ విధానాలను గుడ్డిగా వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలున్న ఈరోజుల్లో అందుకు భిన్నంగా ప్రతిపక్షమంటే ప్రజల పక్షమని నిరూపిస్తూ దేశ ప్రయోజనాల విషయంలో రాజకీయాలను పక్కనపెట్టి పాలక పక్షానికి సహకరించిన చరిత్ర వాజ్ పేయిదేనని పేర్కొన్నారు. భారత మాజీ ప్రధాన మంత్రి, భారత రత్న అటల్ బిహారీ వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా శనివారం రోజు కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో బీజేపీ నేతలతో కలిసి వాజ్ పేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. భారత దేశ వైభవాన్ని, విలువలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నానని, పదవుల కోసం ఎంతటికైనా దిగజారే వ్యక్తులు, పార్టీలున్న ఈరోజుల్లో అందుకు భిన్నంగా నమ్మిన సిద్ధాంతం కోసం, విలువల కోసం కేంద్ర మంత్రి, ప్రధానమంత్రి వంటి అత్యున్నత పదవులనే త్రుణ ప్రాయంగా వదిలేసుకున్న మహా నాయకుడు వాజ్ పేయి అని కొనియాడారు. 2 ఎంపీ సీట్లకే పరిమితమైన బీజేపీని అలుపెరగని పోరాటం చేసి ప్రభుత్వంలోకి తీసుకురావడంతోపాటు మూడుసార్లు ప్రధాని పదవిని చేపట్టిన నేత వాజ్ పేయి అని పేర్కొన్నారు. వాజ్ పేయి ఆలోచనలకు అనుగుణంగా నడుస్తూ భారత్ ను విశ్వగురుగా తీర్చిదిద్దుతున్న నాయకుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని పేర్కొన్నారు. ఆనాడు వాజ్ పేయి హయాంలో వీరోచిత కార్గిల్ పోరాటం చేస్తే మోదీ హయాంలో సర్జికల్ స్ట్రయిక్స్, ఆపరేషన్ సింధూర్ తో పాక్ వెన్నులో వణుకు పుట్టించారు. స్వర్ణ చతుర్భుజీతో జాతీయ రహదారుల విస్తరణకు వాజ్ పేయి నాంది పలికితే వాటిని పరిపూర్ణం చేసిన మహానేత మోదీ. గత పాలకుల హయాంలో లబ్దిదారులకు రూపాయి విడుదల చేస్తే అందులో 15 పైసలు మాత్రమే అందుతోందని, మిగిలిన పైసలు దళారుల చేతుల్లోకి వెళుతున్న సమయంలో జీరో బ్యాలెన్స్ తో కొట్ల పేదలకు బ్యాంకు అకౌంట్లను తెరిపించి సంక్షేమ ఫలాల నగదును దళారుల ప్రమేయం లేకుండా జమ చేస్తున్న గొప్ప నాయకుడు మోదీ అని ప్రధానిని కొనియాడారు.

# దోపిడీ దొంగల ముఠా అరెస్ట్!

## పోలీసుల అదుపులో ముగ్గురు నేరస్తులు



**రాయికల్ ఆగస్టు 16(జనం సాక్షి):**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, మరియు ఎస్సై సుధీర్ రావు సిబ్బంది తో కలిసి రాయికల్ లో ని లలిత ఆలయ సమీపంలో దొంగల ముఠాను అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ రఘు చందర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ... రాయికల్ పోలీస్ స్టేషన్లో ఆరు కేసులకు సంబంధించిన 12 తులాల బంగారం, 15000 నగదు, మూడు మొబైల్ ఫోన్లను మరియు నేరాలకు ఉపయోగించిన ఐ-20 కారును స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు అయిన వ్యక్తులు జగిత్యాల, రాయికల్, మల్యాల, భూపాలపల్లి, భద్రాచలం, మరియు పరిసర ప్రాంతాలలో దొంగతనాల ముఠాపై 30కి పైగా కేసులు ఉన్నాయని మీడియా సమావేశంలో డీఎస్పీ వెల్లడించారు. ఈ దోపిడీలో పాల్గొన్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న పోలీసు సిబ్బంది, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, ఎస్ఐలు సుధాకర్, సుధీర్ రావు, పోలీసు సిబ్బంది హెచ్‌సి గంగాధర్, సుమన్‌లను జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ సత్కరించి నగదు ప్రదానం చేశారు.

# ఉత్తమ సేవకు గుర్తింపు



**ముస్తాబాద్ ఆగస్టు 16 (జనం సాక్షి):**మహాత్ముల త్యాగ ఫలితాలతో పొందిన స్వతంత్ర భారతీయులందరికీ గొప్ప వరం అని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ముస్తాబాద్ తాసిల్దార్ ఆర్ సురేష్ ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ ప్రతిక అధికారిగా వీధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించడంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉంటూ సేవలందిస్తూ ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంశాపత్రాన్ని అందజేసి సత్కరించారు, మండల తాసిల్దార్ సురేష్ కు మండల ప్రజలు నాయకులు ప్రజాప్రతినిధులు మిత్రులు శ్రేయోభిలాషులు అధికారులు పత్రిక విలేకరులు శుభాకాంక్షలు తెలియజేశారు

## శ్రీవాణి పబ్లిక్ స్కూల్లో శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు



**ముస్తాబాద్ ఆగస్టు 16 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో శ్రీవాణి పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు పెద్ది గారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిం ది. విద్యార్థులు కృష్ణ , గోపికల వేశాదారణ తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ప్రతి సంవత్సరం పిల్లలకు శ్రీ కృష్ణ వేడుకలు ఘనంగా ఏర్పాటు చేసి పిల్లల యొక్క మేధస్సు ఈ పెంచడానికి ఇలాంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు, కార్యక్రమం లో స్కూల్ కరస్పాండంట్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్, భావన, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కారానికి డాక్టర్ బాలు ఎంపిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం దేశంలోనే అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించడం,వ్యక్తిగతంగా 77 సార్లు రక్తదానం చేసినందుకు గాను ఐవిఎఫ్ జాతీయ పురస్కారాన్ని 19 వ తేదీ మంగళవారం లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా మరియు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మెఘవాల్ చే న్యూఢిల్లీలోని హొటల్ ది అశోక్ లో అందుకోవడం జరిగిందని తెలియజేశారు.ఈ అవార్డును అందుకోవడానికి సహకరించిన ఐవీఎఫ్ జాతీయ అధ్యక్షులు అశోక్ అగర్వాల్, సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వ్యాపారంలో రాణించాలి.. స్వయం సమృద్ధి సాధించాలి

## హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**గంభీరావుపేట ఆగస్టు 16 (జనం సాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం విజయలక్ష్మి గ్రామైఖ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల విక్రయ కేంద్రము ప్రారంభోత్సవ కార్యక్రమం కు హాజరై ఎరువులు%ం% విత్తనాల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. ప్రారంభించారు.ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు వ్యాపారంలోనూ రాణించాలని, స్వయం సమృద్ధి సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు. మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని కోరారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు. అనవసర ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని సూచించారు. జిల్లాకు సరిపడా యూరియా నిలువలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు .కార్యక్రమంలో , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిషెట్టి విజయ, డి ఆర్ డి ఓ శేషాద్రి తహశీల్దార్ మారుతి రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులందరు సమయ పాలన పాటించాలి



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 15 (జనంసాక్షి) :** ఉద్యోగులందరు సమయ పాలన పాటించాలని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య కోరారు. శనివారం జీఎం కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ సమావేశానికి జీఎం ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సంస్థ సీఅండ్ఎండీ ఎన్.బలరాం ఆదేశాల ఈ నెల 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు అన్నీ గనులలో కంపెనీ స్థితి గతులను గురించి, ప్రస్తుత సంవత్సర ఉత్పత్తి లక్ష్యాలు, ఉత్పాదకత, పరికరాల వినియోగం, ఖర్చు, ఏరియాలో మరియు కంపెనీలో ఉత్పత్తి స్థితి మొదలైన అంశాలపై ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ 2025-26 సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, కంపెనీ లక్ష్యాలు, భూగర్భగనుల యంత్రముల వినియోగం, ఉపరితల గనుల భారీ యంత్రముల వినియోగం, సింగరేణి సంస్థలో అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు, ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి మనమేం చేయాలనే తదితర అంశాలపైన మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఉద్యోగుల నుండి వారి అభిప్రాయాలు, సూచనలు సలహాలు తీసుకోవడం జరిగిందన్నారు. గనులలో పని చేస్తున్న ఉద్యోగుల సంక్షేమము, కంపనీ ఇతర కార్యక్రమాలు తదితర విషయాలను చూడవలసిన భాద్యత జీఎం కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులపై ఉంటుందన్నారు. విధులకు సమయాభావం లేకుండా హాజరై సంస్థ పురోభివృద్ధిలో పాటుపడాలన్నారు. మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, డిజిఎం (పర్సనల్) పి.అరవింద్ రావ్, డిజిఎం (ఐఈడీ) మురళీకృష్ణ, డీజీఎం ( ఫైనాన్స్ ) వెంకట రామచ౦ంద్రం ఉన్నారు. ఈ సమావేశంలో ఎస్ఓటుజీఎం ఏ.రాముడు, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఎస్ఇ పర్చేజ్ పండరినాద్, ఫైనాన్స్ మేనేజర్ తిరుపతి రెడ్డి, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, జీఎం ఆఫీసు పిట్ సెక్రెటరీ సీహెచ్.మహేందర్, జీఎం కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో

## బోధన్ మున్సిపాలిటీ సందర్శించిన జిల్లా కలెక్టర్



**బోధన్, ఆగస్టు 16 ( జనంసాక్షి ) :** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బోధన్ పట్టణంలోని లోతట్టు ప్రాంతాల వార్డులైన 24, 35 వార్డులను శనివారం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో తో కలిసి సందర్శించారు. ఈ మేరకు రహదారులపై నిలిచిన నీటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండడంతో పాటు ముంపు ప్రాంతాలలో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని స్పష్టం చేశారు. చెరువులు కుంటలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే బోధన్ డివిజన్ పరిధిలోని పలు మండలాల్లో సందర్శించి భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులు ఆదేశించారు. ఆయన వెంట రెవెన్యూ అధికారులు, మండల అధికారులు ఉన్నారు

## వచ్చే నెల నుంచి బ్యాగుల్లో రేషన్ బియ్యం




**ముస్తాబాద్ ఆగస్టు 16( జనం సాక్షి):**తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతుంది. మండలంలో రేషన్ కార్డుదారులకి శుభవార్త చెప్పబోతుందని సమాచారం. మూడు నెలల రేషన్ ఒకేసారి పంపిణీ చేశారు కనుక.. ఆగస్టు వరకు రాష్ట్రంలో రేషన్ పంపిణీ ఆగిపోయింది. వచ్చె నెల అనగా సెప్టెంబర్ నుండి రేషన్ పంపిణీ తిరిగి ప్రారంభం కాబోతుంది.ఈ క్రమంలో రేషన్ తీసుకునే వారికి ఉచితంగా రేషన్ బ్యాగులను ఇవ్వనుంది. ఈ బ్యాగుల్లో సన్న బియ్యంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలు కూడా ఉంటాయని తెలుస్తోంది. ఇప్పటికే ఈ బ్యాగులు మండలంలో 22 గ్రామాలలో అన్ని రేషన్ డిపోలకు చేరాయని అధికారులు తెలిపారు.సెప్టెంబర్ నెల నుంచి. రేషన్ తీసుకునే వారికి సన్న బియ్యంతో పాటు ఈ ప్రత్యేకమైన బ్యాగులను ఉచితంగా ఇవ్వనున్నారు. ఈ బ్యాగును బయట కొనాలంటే రూ.50 వరకు ఉంటుంది. ఈ బ్యాగులపై సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల ఫొటోలతో పాటుగా..రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటో కూడా ఉం టుంది. అలానే ఈ బ్యాగు మీద ఇందిరమ్మ అభయ హస్తం పేరుతో ఆరుగ్యారంటీలకు సంబంధించిన వివరాలను కూడా ముద్రించారు.

## ఈనెల 19న కామారెడ్డిలో జరిగే ఏచూరి సంస్మరణ సభకు వేలాదిగా తరలిరండి సిపిఎం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (జనం సాక్షి)**ఈనెల 19న కామారెడ్డి లో జరిగే ఏచూరి మహా సంస్కరణ సభకు వేలాదిగా కార్మికులు కర్షకులు తరలి రావాలని,రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ హాజరులిజిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ కోరారు.ఈనెల 19 మంగళవారం న సిపిఎం పార్టీ అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభ కామారెడ్డి పట్టణంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో జరుగుతున్నదని, దీనికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ హాజరవుతున్నారని, కావున ఇట్టి కార్యక్రమాన్ని జిల్లాలోని పార్టీ కార్యకర్తలు పార్టీ శాఖ కార్యదర్శులు సభ్యులు పార్టీ శ్రేణులు రైతులు కార్మికులు విద్యార్థి యువజనులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చంద్రశేఖర్ కోరారు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్ రాములు హాజరవుతున్నారని తెలిపారు .సీతారాం ఏచూరి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మాత్రమే నాయకుడిగా కాకుండా ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలకు ఒక దిక్సూచి లాగా మార్గదర్శిలాగా పనిచేశాడని అన్నారు.దేశం కోసం దేశ ప్రజలు రైతాంగం కార్మికుల కోసం అట్లాగే ప్రపంచ కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా సామ్రా జ్యావాదానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలని నిర్మించిన వ్యక్తి అని భారత పార్లమెం టులో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుక ఎన్నాడని, పార్లమెంటును ఉద్దేశించి ఏచూరి గారు చేసిన ప్రసంగం దేశ భవిష్యత్తుకు యువ తరానికి మార్గదర్శిలాగా పనిచేస్తుందని తెలిపారు.ఆయన లేని లోటు తీర్చలేనిదని హేచురుకి నివాళులు అర్పించడం అంటే ఆయన చూయి ంచిన బాటలో ముందుకెళ్లడమేనని తెలిపారు.విద్యార్థి దశలోనే ఢిల్లీ లోని చరిత్రాత్మక జేఎన్యు విద్యార్థి సంఘం అధ్యక్షులుగా గెలిచి అనేక విద్యార్థి ఉద్యమాలను నిర్మించిన వ్యక్తిగా ఎమర్జెన్సీ సమయంలో అరెస్టులకు భయపడకుండా ఇందిరా గాంధీ గారి ఇంటి ముందు ధర్నా నిర్వహించి జేఎన్యూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేశాడు కాబట్టి అంతటి మహనీయుని మనం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన బాటలో నడవాలని 19న జరిగే కార్యక్రమాన్ని జిల్లాలోని రైతులు కార్మికులు యువజనులు అట్లాగే ఏచూరి అభిమా నులు అందరు కూడా హాజరై విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ కామారెడ్డి జిల్లా కమిటీ తరపున విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు వెంకట్ గౌడ్, మోతీరాం నాయక్, కొత్త నరసింహులు, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 1 నుంచి గూగుల్ పే, ఫోన్‌పే, సేవలు బంద్

**ముస్తాబాద్ ఆగస్టు 16( జనం సాక్షి):**
నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ సంస్థ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది ఈ చెల్లింపులు వ్యవస్థను నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ధ్రువీకరిస్తూ వచ్చింది. కొత్త కొత్త సదుపాయాలను తీసుకువచ్చింది అయితే ఇందులో భాగంగా అందుబాటులోకి తెచ్చిన కనెక్ట్ రిక్వెస్ట్ ఫీచర్ ను మాత్రం త్వరలో నిలిపి వేయున్నారు. అక్టోబర్ 1 నుంచి ఈ సేవలో నిలిపివే యాలని పేమెంట్ యాప్స్ కు నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ సంస్థ సూచిస్తూ ఇటీవల సర్క్యులర్ జారీ చేసింది, బిల్లులు చెల్లించడం లేదా స్నేహితులు, బంధువులకు డబ్బు పంపడం ఏదైనా సరే అన్నింటికి వంటి యాప్‌లనే వాడుతున్నారు. కానీ, యూపీఐ పేమెంట్లలో మనీ రిక్వెస్ట్ ఫీచర్ అనేది ఇక కనిపించదు.ఈ ఫీచర్ కారణంగా సైబర్ మోసాలు ఎక్కువగా పెరిగిపోతున్న క్రమంలో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా దాన్ని నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది.వాస్తవానికి, ఫీచర్ పీర్-టు-పీర్ ,(పి2పి) కలెక్ట్ రిక్వెస్ట్' అక్టోబర్ 1, 2025 నుంచి యూపీఐ యాప్‌ల లో అందుబాటులో ఉండదు.సైబర్ మోసగాళ్ళు ఈ ఫీచర్‌ను పెద్ద ఎత్తున వాడుతున్నారని నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ చెబు తోంది. అందుకే ఇలాంటి మోసాలకు చెక్ పెట్టేందుకు ఫీచర్ తొలగిస్తున్నట్టు ప్రకటించింది.యూపీఐలో ఈ ఫీచర్ సాయంతో ఏ




యూజర్ అయినా మరో యూపీఐ యూజర్‌కు మనీ రిక్వెస్ట్ పంపవచ్చు. ఇతర యూపీఐ యూజర్ ఆ రిక్వెస్ట్ యాక్సెప్ట్ చేసిన వెంటనే వారి యూపీఐ పిన్ ఎంటర్ చేయకుండానే డబ్బులు డెబిట్ అవుతా యి.యూపీఐ ప్రారంభంలో పేమెంట్లను మరింత సులభతరం చేసేందుకు ఈ ఫీచర్ తీసుకొచ్చారు. కానీ, కాలక్రమేణా ఇది స్కామర్ల కు ఆయుధంగా మారింది.ఈ మోసాల కేసులు పెరిగి పోవడంతో నేషనల్ పేమెం ట్ కార్పొరేషన్ ఇప్పుడు ఈ ఫీచర్ యూపీఐ యాప్స్ నుంచి తొలగించాలని నిర్ణయించింది. ఇప్పుడు యూపీఐ యాప్ వాడే యూజర్లు ఇలాంటి మనీ రిక్వెస్ట్ పేమెంట్లు చేయ లేరు.నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ వారి ప్రకారం. సైబర్ మోసగాళ్ళు ఈ ఫీచర్‌ను దుర్వినియోగం చేస్తున్నా రు. ఈ మోసగా ళ్ళు ఫేక్ ఐడెంటిటీ లేదా ఎమర్జెన్సీ అంటూ వినియో గదారుల నుంచి మనీ రిక్వెస్ట్ పంపుతున్నారు.అది నమ్మి యూపీఐ యూజర్లు ఆ రిక్వెస్ట్ అంగీకరిస్తే యూపీఐ పిన్ అవసరం లేకుండానే డబ్బులు బ్యాంకు అకౌంట్ నుంచి కట్ అయిపోతాయి. ఈ ఫీచర్ కోసం గతంలో రూ. 2వేలు లిమిట్ సెట్ చేసినా ఇప్పటికీ యూపీఐ చీటింగ్ కేసులు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. అందుకే ఈ మనీ రిక్వెస్ట్ ఫీచర్ పూర్తిగా నిలిపి వేయాలని ఎన్‌పీసీఐ నిర్ణయించింది.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### టిపిసిసి డెలిగేడ్ కల్వకుంట్ల సుజిత్ రావు




**మెట్ పల్లి,ఆగస్టు 16,(జనం సాక్షి)**ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని, అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రాకూ డదని ప్రమాదాలకు గురి కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు పలు సూచనలు చేశారు. రెండు రోజులపాటు భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారని, అందువల్ల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలని,పట్టణంతో పాటు పలు మండలాలు, గ్రామాల ప్రజలు వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి దాటవద్దని, శిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండవద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్సఫర్స్ తాకవద్దని, శివారు ప్రాంతాల్లో చేపల వేటకు ఎవరు వెళ్ళొద్దని సూచించారు. అదే విధంగా రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హెూల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు స్థానిక అధికారులు సిద్ధంగా ఉన్నారని, కానీ అన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే స్థానిక అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యలు పొందాలని కోరారు ప్రభుత్వం సంబంధిత కార్యా లయాలలో అధికారులను అప్రమత్తం చేసిందని ఏదైనా అత్య వసరం అయితే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

## కళ్యాణి ప్రాజెక్టు నుండి నీటి విడుదల



**నిజాంసాగర్ ఆగష్టు 16 (జనం సాక్షి)**ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని తిమ్మారెడ్డి గ్రామ శివారులో గల కళ్యాణి ప్రాజెక్టుకు వరద నీరు 800 క్యూసెక్కులు చేరుతుండ టంతో, ప్రాజెక్టు మూడు గేట్లను ఎత్తివేసి 700 క్యూసెక్కుల నీటిని దిగువ మంజీరా నదిలోకి విడుదల చేసినట్లు నీటిపారుదల శాఖ ఏఈ శివ ప్రసాద్ తెలిపారు.అదనంగా 100 క్యూసెక్కుల నీటిని ప్రధాన కాలువలోకి మళ్లించారు అని ఆయన పేర్కొన్నారు.ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 409.50 మీటర్లు కాగా, ప్రస్తుతం నీటి మట్టం 408.50 మీటర్ల వద్ద ఉందని వెల్లడించారు.ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు ఎవరు కూడా ప్రాజెక్టు సమీపానికి వెళ్లకూడదని, భద్రతా చర్యల కోసం దూరంగా ఉండాలని సూచించారు.

## పొంగి పొర్లుతున్న పోచారం ప్రాజెక్టు



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 16 జనం సాక్ష**...ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంతో మండలంలోని పోచారం ప్రాజెక్టు పొంగిపొర్లుతుంది.ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట మండలాల వరప్రదాయని పోచారం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకొని జలకలను సంచరిం చుకుంది.శనివారం ఉదయం పోచారం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులకు చేరుకొని అలుగు దూకుతుంది.పోచారం ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుండి లింగంపేట్, గుం డారం వాగుల ద్వారా 10105 వేల,, క్యూసెక్కుల భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.దీనితో పోచారం ప్రాజెక్టు భారీ ఎత్తున పొంగిపొర్లుతుంది.పోచారం ప్రాజెక్టు అలుగు పొంగిపొర్లతో రైతులు హర్షం వ్యక్తం చెందుతున్నారు.ఈ సంవత్సరం అధికంగా పంటలు బాగా పండుతాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.గత మూడు రోజులుగా పాటు భారీగా వర్షాలు ఉన్నందున పోచారం ప్రాజెక్టు,మంజీరా నది తీరా ప్రాంతం ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని అటువైపు ఎవరు వెళ్ళకూడదని నీటిపారుదల శాఖ డిఈ.వెంకటేశ్వర్లు హెచ్చరించారు.పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా 100 క్యూసెక్కుల నీటినీ పంట పొలాల సంరక్షణకు వదిలినట్లు డిఈ. తెలిపారు.మంజీరా వాగులోనికి పోచారం ప్రాజెక్టు ద్వారా 10005 క్యూసెక్కుల నీరు పొంగి పొర్లుతుందని తెలిపారు.

## పోచారం ప్రాజెక్టును పరిశీలించిన డి.ఎస్.పి



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 16 జనం సాక్షి...**ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని పోచారం ప్రాజెక్టు పొంగిపొర్లడంతో ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస రావు,ఇరిగేషన్ డిఈ. వెంకటేశ్వర్లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసరావు పోచారం ప్రాజెక్టు ఆయకట్టు రైతులు రైతులు అప్రమత్తంగా ఉండాలని మంజీరా తీర ప్రాంతం వైపు ఎవరు వెళ్లకూడదని తెలిపారు.ప్రాజెక్టు వైపు రెండు వైపుల ఎవరు వెళ్ళకూడదని పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి,స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్,ఇరిగేషన్ ఏఈ అశ్విన్ శివనంది ఉన్నారు.

## మంజీరా ముంపు గ్రామాన్ని సందర్శించిన అధికారులు

**బోధన్, ఆగస్టు 16 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం మంజీరా నదికి ఆనుకొని ఉన్న హంగర్గ గ్రామాన్ని శనివారం బోధన మండల అధికారులు సందర్శించి ప్రజలను అప్రమత్తం చేశారు. గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గ్రామం చుట్టూ నీరువచ్చే ప్రాంతాల్లో ముందస్తుగా తీసుకొను చర్యలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అలాగే శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ప్రజలు ఉండవద్దని వారికి గ్రామ పంచాయితి వద్ద పునరావాసం కల్పించడం జరుగుతుందని అధికారులు స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విఠల్, ఎంపీడీవో మధుకర్, అగ్రికల్చర్ ఆఫీసర్ సంతోష్ నాయక్, ఏఈఓ ముజామిల్, స్థానిక పంచాయతీ కార్యదర్శి జహీర్, శ్యామ్ రావ్, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.



## పుట్టినరోజు సందర్భంగా గుజ్జుల రామకృష్ణారెడ్డిని గజమాలతో ఘనంగా,సన్మానించిన కడారి మిట్టపల్లి



**సుల్తానాబాద్,ఆగస్టు 16(జనంసాక్షి) :** పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్క రించుకొని, సుల్తానాబాద్ లో జరిగిన, జన్మదినోత్సవ వేడుకలకు హాజరైన రామకృష్ణ రెడ్డిని శనివారం, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, సామాజికవేత్త సీనియర్ బిజెపి నేత మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా గజమాలతో బిజెపి నాయకులు, పార్టీ శ్రేణుల మధ్య ఘనంగాసత్కరించారు.ఈ సందర్భంగా కడారి అశోక్ రావు, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గుజ్జుల రామకృ ష్ణారెడ్డి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాబోవు కాలంలో భారతీయ జనతా పార్టీని పెద్దపల్లి జిల్లాలో అధికారంలోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేత కన్నం అంజయ్య,కామని రాజేంద్రప్రసాద్,కొమ్ము తిరుపతి యాదవ్, ఎల్లంకి రాజు, నాగుల మల్యాల తిరుపతి, చాత్రాజ్ రమేష్, తోపాటు కూకట్ల నాగరాజు, కందునూరి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో అంతటి దంపతుల ప్రత్యేక పూజలు



**సుల్తానాబాద్,ఆగస్టు 16(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ పుష్పలత దంపతులు శనివారం స్థానిక పెరిక గిద్ద హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, హనుమాన్ దేవాలయ ఆవరణలో మహా బిల్వ వృక్షాన్ని నాటారు. ఈ సందర్భంగా అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ హనుమాన్ దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, సీతా రామచంద్ర స్వామి శివుని యొక్క సంపూర్ణ అనుగ్రహ కృపా కటాక్షం ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరారు.

## గుజ్జుల పుట్టిన రోజు సందర్భంగా దివ్యాంగులకు అన్నదానం చేసిన కామణి రాజేంద్రప్రసాద్

**సుల్తానాబాద్,ఆగస్టు 16(జనంసాక్షి) :** బిజెపి సీనియర్ నేత పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నేత కామణి రాజేంద్రప్రసాద్ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పూర్తి మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా కామని రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రామకృష్ణారెడ్డి రానున్న రోజులలో రాజకీయ రంగంలో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని కోరారు.



## ఘనంగా గజబీన్ కార్ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**సుల్తానాబాద్,ఆగస్టు 16(జనంసాక్షి) :** పట్టణానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు గజ బీమ్ కార్ శ్రీనివాస్ జన్మదిన వేడుకలను స్నేహితులు అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమార్ కిషోర్, బిరుదు కృష్ణ, నోముల శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ తో పాటు రమణ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి



**సుల్తానాబాద్,ఆగస్టు 16(జనంసాక్షి) :** రానున్న మూడు రోజులలో పెద్దపల్లి జిల్లాలో భారీ అతి భారీ వర్షాలు కురువనున్న నేపథ్యంలో జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ఎలక్ట్రానిక్ పరిక రాలకు, కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని, పిల్లలు వృద్దులు మహిళలు లోతట్టుప్రాంతాలకు, నీటి గుంతల వైపు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బిజెపి జిల్లా పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అత్యవసర పరిస్థి తులలో అప్రమత్తంగా ఉంటూ జిల్లా ప్రహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి కోరారు.

# ఘనంగా గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్,ఆగస్టు 16(జనంసాక్షి) :** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బీజేపీ సీనియర్ నాయకులు గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను శనివారం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, ఆధ్వర్యంలో,కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, సామాజికవేత్త సీనియర్ బిజెపి నేత మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, చాత్రాజ్ రమేష్, బిజెపి మున్సిపల్ అధ్యక్ష ుడు కూకట్ల నాగరాజు మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మె ల్యేగా గుజ్జుల రామకృష్ణారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలిచారన్నారు. బిజెపి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని, సీనియర్ బిజెపి నేతగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే పార్టీని ముం దుకు నడిపించే వ్యక్తుల్లో గుజ్జుల రామకృష్ణారెడ్డి ముందు వరసలో ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల నాటికి గుజ్జుల రామకృష్ణారెడ్డి పెద్దపల్లి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తారని వారు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిజెపి పార్టీ శ్రేణులు గుజ్జుల రామకృష్ణారెడ్డిని శాలువాలతో గజమాలతో ఘనంగా సన్మాని ంచా రు.ఈ కార్యక్ర మంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, సామాజికవేత్త సీనియర్ బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, ఓ బి సి జిల్లా అధ్య క్షులు చాత్రాజ్ రమేష్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి కందునూరి కువ ార్, సీనియర్ బిజెపి నేత కామని రాజేంద్రప్రసాద్, ధర్మపురి బిజెపి సీనియర్ నేత కన్నం అంజయ్య, నారాయణస్వామి,గజ బింకర్ పవన్, ఎల్లంకి రాజన్న, పల్లె తిరుపతి, నాగుల మల్యాల తిరుపతి, కొమ్ము తిరుపతి యాదవ్, మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లంక శంకర్ చిట్ట వే ని సదయ్య, భాగ్యలక్ష్మి, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**రుద్రంగి ఆగస్టు 16 ( జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యందు శనివారం శ్రీ కృష్ణాష్టమి నీ పురస్కరించుకొని పాఠశాలలో శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే ఉట్టి కార్యక్రమం నిర్వహించారు. చిన్ని కృష్ణ మరియు గోపికమ్మల వేషధారణలో వచ్చి అలరించారు. కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగ నరసయ్య, పడాల సురేష్ లు ప్రారంభించారు. ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ.. సాంప్రదాయ పండుగలను పిల్లలకు పరిచయం చేయడం వాటి విలువలను తెలపడం ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తులను అప్రమత్తం చేస్తున్న పంచాయతీ అధికారులు



**ఎడపల్లి, ఆగస్టు 16 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలంలో గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు శిథిలావస్థకు చేరిన ఇండ్లలో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. శనివారం సాయంత్రం కూడా భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ అప్రమత్తం చేయడంతో పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో నివసిస్తున్న పూరి గుడిసెలు, పాత ఇండ్లలోని ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు వారిని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో లేక పంచాయతీ కార్యాలయం వద్ద పునరావాసం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఎడపల్లి మండలం వడ్డాపల్లి గ్రామంలోని నిర్వాసితులను పంచాయతీ కార్యదర్శి రమేష్, సిబ్బంది తేజ అప్రమత్తం చేశారు.

## కల్దుర్కిలో అటల్ బిహారీ వాజ్ పై వర్ధంతి వేడుకలు



**బోధన్,ఆగస్టు16(జనంసాక్షి ) :**బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో శనివారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భరతమాత ముద్దు బిడ్డ అటల్ బిహారీ వాజ్ పై వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన చేసిన చట్టాలు, మరియు నదుల అనుసంధానం పరిణతి చెందిన రాజకీయ నైపుణ్యంతో, విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని అభివృద్ధి వైపుగా నడిపించిన నాయకుడు మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కార్యదర్శి జంగం వెంకటేష్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ న్యాలం శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు రామ్, శివ కార్యకర్తలు గంగా కిషన్, అశోక్, సాయిలు, ధర్మయ్య, గంగాధర్, అశోక్ పటేల్ , శంకర్, భూమ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మాధవ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన జెఎస్ఆర్

**సైదాపూర్ ఆగస్టు 16 (జనం సాక్షి)** సైదాపూర్ మండలం రాయికల్ గ్రామానికి చెందిన ,బీజేపీ నాయకులు గుర్రాల మాధవ రెడ్డి గుండె పోటు తో మరణించిన విషయం తెలూసుకొని వారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె ఎస్ ఆర్ పరామర్శించారు.వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి,వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు.మాధవ రెడ్డి అకస్మాత్తుగా గుండె పోటు తో మరణించడం తీవ్రంగా కలచివేసిందని,వారి మృతి పార్టీకి తీరని లోటని అన్నారు.మాధవ రెడ్డి ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారుఈ కార్యక్రమంలో రాయికల్ గ్రామ మాజీ సర్పంచ్ కేడిక మధుకర్ రెడ్డి,పైడాకుల శ్రీనివాస్, రావుల వివేక్ రెడ్డి,గుర్రాల రవీందర్ రెడ్డి,గుర్రాల అమరేందర్ రెడ్డి,దాడి రాజు,గుంపుల రాజు,ఊసకోయల సంజీవ్, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు



రాయికల్ గ్రామంలో

## రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియ మండల కేంద్రంలోని కేశవ గార్డెన్ లో శనివారం నిర్వహించారు. ఈ నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా జంగపెల్లి కనకయ్య, అధ్యక్షులుగా జంగపెల్లి వెంకటేశం, ఉపాధ్యక్షులుగా జంగపెల్లి ఎల్లయ్య, కోశాధికారిగా జంగపెల్లి రవి, కార్యవర్గ సభ్యులుగా బొద్దుపల్లి సదయ్య, జంగపల్లి నాగరాజు, నల్లూరి శంకర్, తోటపెల్లి కొమురయ్య, జంగపల్లి నాగరాజు, జంగపల్లి శ్రీనివాస్, జంగపల్లి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం



**బోధన్, ఆగస్టు 16 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం అమ్దాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అంకిత, శ్రీజ, ప్రజ్వలు ట్రిబుల్ ఐటీ ప్రవేశాలకు సీటు సాధించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలేవర్ ప్రభాకర్ 3వేలు, పిఏసిఎస్ సీఈవో రాజేశ్వర్ 4వేలు,విశ్రాంత ఉపాధ్యాయుడు ఖలీల్ 7 వేలు నగదు పురస్కారాన్ని అందజేశారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ యువకులు, గ్రామస్తులు సంయుక్తంగా విద్యార్థినిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పోరెడ్డి గంగాధర్, పల్లెన్న, ప్రభాకర్, రుక్మాజీ, రాజు, సాయన్న, అశోక్, సాయి, వెంకటేష్, రాము, అస్రార్, సాయిలు, సంతు, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దాడి మురళికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన దుద్దిల్ల శీను బాబు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన దాడి మురళి జన్మదిన సందర్భంగా మంథని పట్టణంలోని వారి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ సేవ పురస్కారాన్ని అందుకున్న మంథని ఎస్సై డేగ రమేష్



**మంథని, (జనంసాక్షి) :** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన వేడుకల్లో ఉత్తమ ఎస్సైగా మంథని ఎస్ఐ డేగ రమే ష్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు రామగుండం ఎమ్మెల్యే మక్కా సింగ్ రాజ్ ఠాగూర్ చేతులమీదుగా ప్రశంసా పురస్కారాన్ని అందుకున్నారు.

## సిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్



**మంథని, (జనంసాక్షి) :** స్వాతంత్ర దినోత్సవం సందర్భం గా శుక్రవారం రామగుండం కమిషనరేట్ లో నిర్వహించిన వేడుకల్లో ఉత్తమ ఎస్ఐ గా కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ రామగుండం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఎస్సై కొట్టే ప్రసాద్ ప్రశంస పత్రాన్ని అందుకోవడం పట్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## అక్రమంగా తరలిస్తున్నఇసుక లారీ పట్టివేత.



**గంభీరావుపేట ఆగస్టు 16 (జనం సాక్షి):** పెద్దపల్లి టూ కామారెడ్డి ప్రభుత్వ పర్మిట్ కలిగిన 35 టన్నుల ఇసుక లారీ రాజన్న సిరిసి ల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి మళ్ళించడంతో గంభీరా వుపేట పోలీసులు శుక్రవారం రాత్రి టీఎస్ 02 యుఇ 1203 నెంబర్ గల అట్టి లారీని డ్రైవర్ తో పాటు అదుపులోకి తీసుకున్నారు, ప్రభు త్వ అనుమతి పత్రాలు ఉన్నప్పటికీ ఇసుక లారీని గంభీరావుపేట మం డల కేంద్రానికి తరలించడం ఏమిటని ఆ కోణంలో పోలీసులు విచారి స్తున్నారు, అంతేకాకుండా మైనింగ్ అధికారులు ఇసుక లారీ విషయం ఏమిటో తేల్చాలని మైనింగ్ అధికారులకు పంపినట్టు ఎస్సై రమాకా తెలిపారు

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి మంథని ఎస్సై డేగ రమేష్



**మంథని, (జనంసాక్షి) :** గంజాయి ఇతరత్రా మత్తు పదార్థాలకు ప్రజలు దూరంగా ఉండాలని మంథని ఎస్సై డేగ రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి మంథని మండలం గద్దలపల్లి, విలోచవరం గ్రామాల్లో గంజాయి మత్తు పదార్థాల నియంత్రణపై మంథని పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంతో బంగారు భవిష్యత్తు ఉన్న నేటి యువత గంజాయి లాంటి మతపదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి, మత్తు పదార్థాల సరఫరా వినియోగం పై ఏదైనా సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**మంథని, (జనంసాక్షి) :** ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిదిగాంచిన మంథని పట్టణంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ రాధాకృష్ణ ఆలయం, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి, శ్రీ కోదండ రామాలయంలో వేదమంతాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలు భక్తుల సందర్శనతో పండుగ వాతావరణం నెలకొంది. అలాగే పట్టణంలోని పాఠశాలల్లో చిన్నపిల్లలు రాధాకృష్ణుల వేషధారణలో కనువిందు కలిగించారు. శ్రీ కృష్ణుని గురించి అన్ని విషయాలు తెలుసుకోవడం వలన ఈ పండగ కళ మరింత పెరుగుతుంది. కృష్ణుడు తన అవతారంలో స్నేహితుడు, మార్గదర్శి, తత్వవేత్తగా భారత సంస్కృతిని, మన జీవితాలను అనేక రకాలుగా ప్రభావితం చేసారు. అల్లరి కృష్ణుడు, కొంటె కృష్ణుడు, వెన్న దొంగ, వెన్న గోపాలుడు పలు రకాల పేర్లతో శ్రీ కృష్ణుడిని మనం పిలుస్తూ మరిస్తూ ఉంటాం. చెడును అంతమొందించి మంచిని పెంచేందుకు శ్రీకృష్ణుడు అవతరించాడు. తన అల్లరి చేష్టలతో విసుగుపుట్టించినా ఆ చిలిపి కృష్ణుడంటే వయసులో ఉన్న ఆడపిల్లలకు, పెద్దవాళ్లుకు, చిన్నవాళ్లకు సైతం అందరికీ ఇష్టమైన దైవం. శ్రీ కృష్ణుడు జన్మించిన (అవతరించిన) రోజే "శ్రీ కృష్ణాష్టమి". ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, ఆయనకు ఇష్ట మైన నైవేద్యాలు, పూజలు, అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

## డిగ్రీ కర్షక్ బీఇడీ కళాశాల మధ్యలో ఉన్న ప్రహరి గోడకూలి ప్రజల అంరాయం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (జనం సాక్షి)**వర్షాల కారణంగా కామారెడ్డి డిగ్రీ కళాశాలకు, కర్షక్ బీ.ఈడి వెనుక సైడ్ గోడ కూలీ పోయింది. ఇప్పటి వరకు మూడుసార్లు కూలీ పోవడం వల్ల కాకతీయ నగర్ కాలనీ, 14వ వార్డ్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఏడాది ఇలాంటి పరిస్థితి వస్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ కూలిన గోడను సందర్శించారు. గోడ కూలడంతో సత్వరమే మున్సిపల్ అధికారులకు, డిగ్రీ కళాశాల, శిశు మందిర్ సిబ్బందికి సమాచారం అందించారు. సత్వరమే సహాయక చర్యలు చేపట్టాలని మాజీ మున్సిపల్ చైర్మన్ ఇందుప్రియా కోరారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ కు ఫోన్ లో వివరించగా, సోమవారం సాయంత్రం 6గంటలకు సమావేశం అయి పూర్తి స్థాయి పరిష్కారం చేయాలనీ కోరారు. ఈ సమావేశంకు డిగ్రీ, కర్షక్ కళాశాల, శిశు మందిర్, కాలనీ వాసులు సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారు. ఘటన స్థలంకు చేరిన డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సాల్ కిష్టయ్యను కాకతీయ నగర్ కాలనీ వాసులు, 14వ వార్డ్ ప్రజలు నిలదీశారు. డిగ్రీ కళాశాల, కర్షక్ బీ.ఈడి కళాశాల, శిశు మందిర్ తీరు పట్ల కాకతీయ నగర్ కాలనీ, 14వ వార్డ్ ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తు ఆందోళన చేశారు.

## మాజీ జెడ్పిటిసి నరసయ్య గౌడ్ ఇంట్లో చోరీ



**గంభీరావుపేట ఆగస్టు 16 (జనం సాక్షి):** మాజీ జెడ్పీటీసీ మల్లు గారి నరసయ్య గౌడ్ ఇంట్లో శుక్రవారం రాత్రి దొంగతనం జరిగింది. కుటుంబ సభ్యులు తమ స్వంత పనుల నిమిత్తం పర గ్రామం వెళ్లగా, ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు తాళాలు పగులగొట్టి విలువైన వస్తువులు ఎత్తుకెళ్లినట్టు సమాచారం. శనివారం ఉదయం కాలనీ వాసులు గమనించి పోలీసులకు తెలియజేశారు. వివరాలు తేల్వాల్సి ఉంది.

## సుభాష్ యూత్ నూతన నియామకం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాకమాన్ పూర్ గ్రామ సుభాష్ యూత్ కమిటీని శనివారం మాజీ ఎంపీపీ మల్యాల రామచంద్రం గౌడ్ ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా మల్యాల రామచంద్రం గౌడ్ , అధ్యక్షునిగా రేవల్లి శివ, ఉపాధ్యక్షుడిగా దొంకెన విజయ్, ప్రధాన కార్యదర్శులుగా పొన్నం రమేష్, కంజుల రాజ్ కుమార్, కోశాధికారిగా గజల్ శ్రీకాంత్, సహాయ కార్యదర్శిలుగా ఎండి అష్రఫ్ ,బొంగుని శివ, ప్రధాన సలహాదారులుగా గట్టు సతీష్ గౌడ్ రేవెల్లిఅలాగే సభ్యులుగా గట్టు ఆకాష్ నల్లవెల్లి ఈశ్వర్ పొన్నం సిద్ధార్థ తదితరులు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. వీరికి సుభాష్ యూత్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (జనం సాక్షి)**కృష్ణాష్టమి సందర్భంగా శనివారం శ్రీకృష్ణ మందిరంలో పూజలు నిర్వహించడం జరిగింది. చాలామంది భక్తులు పాల్గొనడం జరిగింది..ఈ సందర్భంగా శ్రీకృష్ణుని వేషధారణలో ఉట్టిని చిన్ని కృష్ణుడు ఉట్టిని కొట్టాడు.ఈ కార్యక్రమంలో ఆంజనేయ శర్మ మాట్లాడుతూ భక్తి భావన పెరగాలని శ్రీకృష్ణుడి ప్రపంచానికి దారి చూపిన గొప్ప పరమాత్ముడని, వారు చూపించిన అడుగు జాడల్లో మనం నడవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ మందిర్ కమిటీ అధ్యక్షులు శివాజీ రావు, జనరల్ సెక్రటరీ గంగాధర్ రావు, సుధాకర్ రావు, ,మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు, ,ఆర్కే గ్రూప్ కరస్పాండెంట్ రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి,, భూంరావు,దత్తాత్రి,కిషన్ రావు,,రాంచందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు పుట్టినరోజు వేడుకలకు గిఫ్ట్ గా యూరియా బస్తా



**వేములవాడ (జనంసాక్షి):**పుట్టినరోజు వేడుకలకు బహుమతులు, కనుకలు ఇస్తారు, కానీ ఇక్కడ ఓ రైతు పుట్టినరోజు వేడుకలకు యూరియా బస్తా అందజేసిన వైనం. వేములవాడ మున్సిపల్ పరిధిలోని షాత్రాజ్ పల్లి గ్రామంలో మారు కిషన్ రెడ్డి అనే రైతు 50వ పుట్టినరోజు పురస్కరించుకొని ఆయన మిత్రులు, తోటి రైతులు ఎవరు ఊహించని రీతిలో యూరియా బస్తాను బహుమతిగా అందజేశారు. ఇటీవల యూరియా బస్తాలు కొరత ఉన్న సందర్భంలో తమలాంటి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యూరియా కొరత వల్ల తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు అందరికీ తెలిసేలా మిత్రుని పుట్టినరోజు సందర్భంగా యూరియా బస్తా ను బహుమతిగా ఇచ్చామని తెలిపారు. అధికారులు రైతుకు ఒక యూరియా బస్తా ఇస్తున్నారని వినూత్నంగా పుట్టినరోజుకు యూరియా బస్తా ఇవ్వడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది.

## మలిదశ ఉద్యమ కారుని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి



**సదాశివ నగర్ ఆగస్టు 16 (జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని మలిదశ ఉద్యమకారుడు రామస్వామి అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని శనివారం ఆయన కుటుంబాన్ని సదాశివ నగర్ ఉమ్మడి మండలమాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు పరామర్శించారు. 2001లో తెలంగాణ కోసం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఉద్యమాన్ని చేపట్టగా మేజర్ గ్రామపంచాయతీ అయినా రామారెడ్డి గ్రామం నుంచి ఉద్యమానికి ఊపిరి అందించిన రామస్వామి నేడు కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాడు. ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. వైద్యానికి అవసరమైన సాయం అందించడానికి టిఆర్ఎస్ పెద్దలను సంప్రదిస్తానని మాజీ జెడ్పిటిసి కుటుంబ సభ్యులకు చెప్పగా వారు తాము అన్ని దావకానాలకు తీసుకెళ్లామని వైద్యం చేయడానికి వైద్యులు అతని శరీరం సహకరిచడం లేదని చెప్పారు. ఎలాగైనా తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. మన మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్ , కేటీర్, హరీష్ రావు ల ద్రుష్టి కి తీసుకెళ్లి సహాయం అందేవిధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మోషన్ పూర్ దత్తు గడ్డం రవీందర్ రెడ్డి గోకుల్ తండా లింబాద్రి నాయక్ కిరణ్ కుమార్ రెడ్డి జంగం లింగం తదితరులున్నారు.

## మహిళలు వ్యాపార అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**వేములవాడ గ్రామీణం, ఆగస్టు 16 (జనంసాక్షి):** ఇందిరా మహిళా శక్తి ద్వారా ఎరువులు, ఫర్టిలైజర్ దుకా ఖాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా రాణించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఇందిరా మహిళా కింద వేములవాడ రూరల్ మండలం బొల్లారంలో శ్రీ శివరామ గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాలు దుకాణాన్నీ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడాతు రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. మహిళలు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని కోరారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, డి పి ఎం లు ,ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, వేములవాడ రూరల్, ఏ ఓ, ఏ ఈ ఓ లు, ఏపిఎం కుమారస్వామి, సీసీ మల్లేశం,వేములవాడ రూరల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వకులభరణం శ్రీనివాస్, ఏ ఎం సి డైరెక్టర్ లు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాలసాని దశరథం, వివిధగ్రామాల మాజీ సర్పంచ్ లు,మహిళా గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు, మహిళా సంఘ సభ్యులు, రైతులు, మహిళా రైతులు వివో ఏ లు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కడం మంథని ప్రజలకు గర్వకారణం



**మంథని, (జనంసాక్షి) :** ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ %-% 2025' జాబితాలో మన మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఏడవస్థానంలో నిల్వడం మన మంథని నియోజకవర్గ ప్రజలకు గర్వ కారణమని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ అన్నారు. తమ సమర్థవంతమైన నాయకత్వం, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహిమిస్తూ భారత్ ను ఏఐ రంగంలో అగ్రగామిగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న వ్యక్తులకు ఇందులో చోటు కల్పించాగా శ్రీధర్ బాబుకు చోటు దక్కడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర పురోభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తు మన మంథని ఖ్యాతిని దశదిశలా చాటుతున్న మంత్రికి మనమంత అండగా నిల్వడంతోనే అది సాధ్యమయిందన్నారు. మంథని పై ప్రత్యేక దృష్టిసారించి విద్యారంగాన్ని, వైద్య రంగాన్ని, రవాణా రంగాన్ని ముందుకు తీసుకెళ్తున శ్రీధర బాబు కు ప్రత్యేక దన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. మంథని ప్రభుత్వ ధవాఖాన అభివృద్ధికి నిధులు 25 లక్షలు మంజూరీ చేసి అన్ని విభాగాల అభివృద్ధికి సహకరించినందుకు, ప్రజల ఆరోగ్యానికి బరోసా కల్పించుటకు కృషి చేస్తున్నందుకు, ఏడు కోట్ల నిధులతో గోదాముల నిర్మించుట, సోలార్ ప్లాంట్ నిర్మించుటకు ఐదు కోట్ల నిధులు శంకుస్థాపన చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న రోజుల్లో మరిన్నిఅభివృద్ధి కార్యక్రమాలు చేస్తారని మంథని నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతారని విశ్వసిస్తున్నామని జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జి అన్నారు.

## ముంపు గ్రామాన్ని సందర్శించిన..జుక్కల్ ఎమ్మెల్యే



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 16 (జనం సాక్షి) :**కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలో ముంపు గ్రామమైన చిన్న ఎక్లారా గ్రామాన్ని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మి కాంతారావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో అకాల వర్షాల వల్ల చెక్ డ్యామ్ కు సంబంధించిన కెనాల్స్ తెగిపోయి గ్రామం ముంపుకు గురైంది. దీంతో నీట మునిగిన ప్రాంతాలను జుక్కల్ ఎమ్మెల్యే తోట అధికారులతో కలిసి పరిశీలించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాసిరకం పనులతో నిర్మించిన చెక్ డ్యామ్ నాణ్యత లోపించి దెబ్బతినడంతో ఈ పరిస్థితికి కారణమైందని ఎమ్మెల్యే తెలిపారు. చెక్ డ్యామ్, కెనాల్స్ ను పునర్నిర్మించేందుకు అంచనా వ్యయాన్ని రూపొందించాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే తానే స్వయంగా వాటి నిర్మాణానికి సంబంధించిన డ్రాయింగ్స్ వేసి అధికారులకు వివరించారు. అధికారుల బృందం జరిగిన నష్టాన్ని అంచనా వేసి నివేదిక రూపొందించి ఇవ్వాలని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందేలా చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. వర్షాలు తగ్గి పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## వంతెనపై చెత్తను తొలగించిన ఎస్సై



**పెద్ద కొడప్గల్ ఆగస్టు 16 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని పోచారం, పోచారం గ్రామాల మధ్య గల వంతెన పైన వరదకు కొట్టుకు వచ్చిన చెత్త పేరుకుపోయింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గ్రామాలను సందర్శించడానికి వెళ్లిన ఎస్సై అరుణ్ కుమార్ యాదవ్ వంతెనపైన చెత్తను గమనించి సిబ్బంది, స్థానికులతో కలిసి తొలగించారు. ఎస్సై ని స్థానికులు అభినందించారు. తదనంతరం విట్టల్ వాడి వద్ద వాగును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ఆయా గ్రామస్తులు ఉన్నారు.

## అంజనాద్రి లో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం



**నిజాంసాగర్ ఆగష్టు 16 (జనంసాక్షి)** నిజంసాగర్ మండలం పరిధిలో గల అంజనాద్రి ఆలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పట్లోళ్ల కిషోర్ కుమార్ మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా ప్రతి శనివారం 21 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించినట్లు తెలిపారు. శ్రావణమాసం ముగింపు సందర్భంగా వచ్చే 23వ తేదీన సంగారెడ్డి జిల్లాలో గల కొప్పుల్ సంగమేశ్వర ఆలయానికి భక్తులతో పాదయాత్రగా వెళ్లడానికి పోస్టర్లను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చి పాదయాత్రలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తజనం బృందం పాల్గొన్నారు. అనంతరం అంజనాద్రి క్షేత్రాన్ని బాన్సువాడ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు సందర్శించారు. కిషోర్ కుమార్ శాలువాతో సన్మానించి అంజనాద్రి క్షేత్ర చిత్రపటాన్ని అందించారు.

## కాటేపల్లిలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**పెద్ద కొడప్గల్ ఆగస్టు 16 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో శనివారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ ప్రతిమను తీసుకొని ఊరేగింపుగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భక్తి పాటలు పాడుతూ ర్యాలీ తీసారు. చిన్ని కృష్ణయ్య వేషధారణలో బాలుడు ఆకట్టుకున్నాడు. పలు వీధులలో శ్రీకృష్ణుడితో ఉట్టి కొట్టించారు. అనంతరం హనుమాన్ ఆలయం వద్ద ఉత్సవం నిర్వహిస్తూ శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, పిల్లలు ఉన్నారు.

# చినుకులు పడితే రోడ్డుపై పొంగిపొర్లుతున్న చెరువు నీరు



**మేడిపల్లి, ఆగస్టు 16 (జనంసాక్షి):** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రం నుండి కూతవేటు దూరంలోనే ఉన్న కొండాపూర్ గ్రామ చివరిలో గల మత్తడికి మోక్షం ఎప్పుడు కలుగుతుందోనని ప్రజల ఎదురుచూపులు?. శుక్రవారం రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి గ్రామంలో గల పెద్ద చెరువు నిండి రాకపోకలకు శనివారం తీవ్ర అంతరాయం కలిగించింది. వర్షాకాలం వచ్చినా ప్రతి సారి ఉమ్మడి మేడిపల్లి మండల గ్రామాల ప్రధాన రహదారి అయినటువంటి కొండాపూర్ గ్రామం మీదుగా విలయతబాద్, కాచారం, వెంకటరావుపేట, రాగోజిపేట, ఒడ్యాడ్ వరకు వెల్లె ప్రయాణికులు కొండాపూర్ గ్రామంలోని రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత వేములవాడ శాసన సభ్యులకు ఎన్నో వినతి పత్రాలు ఇచ్చిన కానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రస్తుతం ఉన్న శాసన సభ్యుల దృష్టికి తీసుకువెళ్ళితే అధికారంలోకి వచ్చినా కొత్తలో సానుకూలంగా స్పందించిన కానీ వంతెన నిర్మాణానికి చొరవ చూపకపోవడంతో గ్రామస్తులు వాహనదారులు తమ ఆవేదనని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ప్రత్యేక దృష్టి సారించి సాధ్యమైనంత తొందరగా అక్కడ బ్రిడ్జి నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని ఆ దారి గుండా వెల్లె వివిధ గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్



**సదాశివ నగర్ ఆగస్టు 16( జనం సాక్షి )**ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ సదాశివనగర్ మండలంలోని తిర్మానపల్లి, కల్వరాల్, పద్మాజీ వాడి, మోడేగావ్, ధర్మరావుపేట, అమర్లబండ గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే గారు, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. లబ్ధిదారులు స్పందిస్తూ, పనుల నాణ్యత, పురోగతి పట్ల సంతృప్తిగా ఉన్నట్టు తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ పేదోడు ఇల్లు కట్టి గృహప్రవేశం చేసిన రోజే విజయం సాధించిన వాళ్ళం అవుతామని అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ కాలనీ లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవల గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్ గారిని కలిసి నియోజకవర్గానికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని ప్రథమ స్థానం లో నిలిపెందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కల్వరాల్ గ్రామంలో శ్రీ కృష్ణ దేవాలయ సందర్శనశ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు కల్వరాల్ గ్రామంలోని శ్రీ కృష్ణ దేవాలయాన్ని సందర్శించారు. దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తులతో కలసి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న ఫంక్షన్ హాల్‌కు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ఫంక్షన్ హాల్ నిర్మాణం ద్వారా గ్రామస్థులకు సమూహ కార్యక్రమాలు నిర్వహించేందుకు మంచి వేదికగా నిలుస్తుందని ఎమ్మెల్యే గారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గారు ఈ వెంట ఎంపీడీవో సంతోష్ గారు వివిధ గ్రామాల సెక్రెటరీ లు తిపిరిశెట్టి గంగాధర్ ,ఎర్రవాటి లింగారెడ్డి, ఏనుగు కిష్టారెడ్డి ,లింగారెడ్డి ,రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కృత్రిమ కొరత

## మండిపడుతున్న రైతులు




**కోనరావుపేట(జనంసాక్షి):** కోనరావుపేట మండలంలో కొంతమంది ఫర్టిలైజర్ డీలర్లు కరీంనగర్ డిస్ట్రిబ్యూటర్లతో కుమ్మక్కై యూరియాను కృత్రిమంగా కొరతగా సృష్టిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. యూరియా బస్తా ఇవ్వాలంటే లింకుగా పొటాషి లేదా గంట గోలీలు తప్పనిసరిగా కొనాలంటూ బలవంతం చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి .మార్కెట్‌లో రూ.270కే లభించే పొటాషిని రూ.750కు అమ్ముతూ రైతులపై అదనపు భారాన్ని మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక బస్తా యూరియా కోసం రైతులు మరొక బస్తా పొటాషి కొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. డీలర్ల ఈ దందాతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ అక్రమాలపై మండల వ్యవసాయ అధికారి తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# మృతి చెందాక అవయవాలు తీసుకోవాలని వినతి

## హామి పత్రం వ్రాసి ఇచ్చిన దుంపెన రమేష్



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 16,(జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాణపూర్ గ్రామానికి చెందిన పర్యవరణ ప్రేమికుడు దుంపెన రమేష్ తన మరణం తర్వాత మృతదేహాన్ని కాల్చకుండా, పూడ్చకుండా మెడికల్ కాలేజికి అప్పగించి అవయావాలు దానం చేయాలని అంగీకార పత్రాన్ని సిరిసిల్లలోని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్‌కు శనివారం రాసిచ్చినట్లు దుంపెన రమేష్ తెలిపారు. దుంపెన రమేష్ కొన్ని దశబ్దాలుగా మొక్కలను నాటుతూ, పెంచుతూ, అందరికి ఉచితంగా పంపిణి చేస్తూ మొక్కల ప్రేమికుడిగా పేరుపొందుతూ తన స్వగ్రామము వదిలి మండల కేంద్రంలో నివసిస్తున్నాడు. తాను మృతిచెందిన తరువాత మృతదేహం అవయవాలు పూర్తిగా కాలి బూడిద అవుతాయని వాటిని ఇతరులకు దానం చేసి వారికి పునర్జన్మను ఇవ్వడం మానవ ధర్మమని బావించి హామీ పత్రాన్ని సిరిసిల్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్‌కు అందజేయగా కాలేజి ప్రిన్సిపాల్ రఘునందన్ అట్టి వినతిని హైదరాబాద్‌లోని సైన్స్ కళాశాలకు పంపించడం జరిగిందని త్వరలోనే తన అవయావాలు తీసుకోవడానికి తనకు దృవీకరణ పత్రం రావడం జరుగుతుందని రమేష్ తెలిపారు. మరణం అనంతరం అవయవాల దానం చేసిన రమేష్‌ను వివిధ పార్టీల నాయకులు, సంఘాల ప్రతినిధులు అభినందించారు.

# కృష్ణ మందిర్‌లో గోకుల అష్టమి వేడుకలు



**సదాశివ నగర్ ఆగస్టు 16 (జనం సాక్షి )**లింగంపల్లి కృష్ణ మందిర్ లో కృష్ణాష్టమి వేడుకల్లో పలువురు నాయకులు పాల్గొన్నారు . గోకుల అష్టమి సందర్భంగా శ్రీకృష్ణుని ఉయ్యాల కార్యక్రమంలో పాల్గొని అంజనేయ శాస్త్రి ప్రవచనాలను భక్తులు విన్నారు. శ్రీకృష్ణుడు గురువు బాధ్యతలు ఉన్నాడని ఆయన ఎవ్వరు అడిగిన సహాయం చేయడానికి వెనుకకు రాలేదని ఆయన తెలిపారు. ప్రతి మనిషి శ్రీకృష్ణుని బాటలో నడిచి సంపాదించిన దాంట్లో కొంత సాయం చేయాలని ఆయన సూచించారు. శ్రీ కృష్ణుని జన్మదినం సందర్భంగా లింగంపల్లి ఆలయంలో పెద్ద ఎత్తున అలంకరణ చేశారు. ఆలయాల అలంకరణ చేసి భక్తులు సంతోషించారు మచాలే బాబా, మనోహర్ బాబా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కృష్ణ మందిర్ లో కూడా ఉట్టి కొట్టడం ఉయ్యాల కార్యక్రమాలను మహిళలు పెద్ద ఎత్తున హాజరై ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి ,మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు, కామారెడ్డి కృష్ణ నిర్వాణ కమిటీ అధ్యక్షుడు శివాజీ రావు, ఉద్యోగాల సంఘాల రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ రావు, ఆర్కే గ్రూపుల విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి, ఆర్కే కాలేజ్ ప్రిన్సిపాల్ దత్తాద్రి ,నివారణ కమిటీ కార్యదర్శి గంగాధర్ రావు కిషన్ రావు రామచంద్రరావు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మేడిపల్లి, జూలై 16 (జనంసాక్షి):** ఉమ్మడి మేడిపల్లి మండలంలోని ప్రజలు అవసరమైతే తప్ప బయటకి రాకూడదని,లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,విద్యుత్ స్థంభాలకి, విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని,పశువులను మేపడానికి బయటకి వెళ్లినవారు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేటకి వెళ్లరాదని, రైతులు వ్యవసాయ బావుల దగ్గరికి వెళ్ళినప్పుడు కరెంటు మోటర్లతో జాగ్రత్తగా ఉండాలని,శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకూ డదని, అత్యవసర సమయంలో సహాయం కొరకు డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదిం చగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలొ ఇరిగేషన్, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు...

# శ్రీరాం సాగర్ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం. చక్రపాణి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 16 (జనం సాక్షి) :**గోదావరి నదిలో భారీగా వరద నీరు చేరుతోందని శ్రీరాం సాగర్ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం. చక్రపాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరి నదిలో భారీగా వరద నీరు పెరిగే అవకాశం ఉన్నందున గోదావరి నదీ పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు, ప్రజలు గోదావరి నదిని దాటే ప్రయత్నం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉత్తర తెలంగాణ వరప్రదాయని శ్రీరాంసాగర్ కు భారీగా వరద పోటెత్తింది. శనివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో 56,428 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చింది. 9 గంటల ప్రాంతంలో అది 89,466 క్యూసెక్కులకు పెరిగింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం 80.5 టీఎంసీలకు గాను 51.659 పిఎంసిల నీరు నిల్వ ఉంది. కాకతీయ కాలువకు 5000 క్యూసెక్కులు, సరస్వతి కెనాల్ కు 500 క్యూసెక్కులు, అలీ సాగర్ లిఫ్ట్ కు 108 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కుల నీటిని విడుదల కొనసాగుతోంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి ప్రస్తుతం 6452 క్యూసెక్కుల అవుట్ ఫ్లో కొనసాగుతోంది. మహారాష్ట్రతో పాటు నిజామాబాద్, నిర్మల్ జిల్లాలలో భారీగా వర్షం కురుస్తోంది. గోదావరి ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద నేపథ్యంలో ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు వరద పెరుగుతోంది. శనివారం వరద లక్ష క్యూసెక్కులకు చేరే అవకాశం ఉందని ప్రాజెక్టు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సీజన్ లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరదరావడం అది లక్షపై చిలుకు రెండవసారి మాత్రమే

# చెరువు కట్టను పరిశీలించిన అధికారులు



**పెద్ద కొడప్గల్ ఆగస్టు 16 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామ ఊర చెరువును శనివారం తహసీల్దార్ దశరథ్, ఇన్చార్జి ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, ఇరిగేషన్ ఏఈ సుకుమార్ రెడ్డి పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాల క్రితం నుంచి కుదించుకుపోతున్న చెరువు కట్టను తనిఖీ చేశారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఏఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్, నాయకులు గంగాగౌడ్, శంకర్, హన్మండ్లు, ఇస్మాయిల్ పటేల్, బాల్ రాజ్, రామప్ప, తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న రాజన్న గుడి రోడ్డు వెడల్పు పనులు



**వేములవాడ, ఆగస్టు 16 (జనంసాక్షి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయం ముందు ప్రధాన రహదారి విస్తరణ పనులు వేగంగా సాగుతున్నాయి. రోడ్డు విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.47 కోట్లు మంజూరు చేసి, ఆలయం ఎదురుగా ఉన్న రోడ్డును 80 ఫీట్ల వెడల్పుతో ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇప్పటికే 254 ఇళ్లు, దుకాణాలు తొలగించగా మట్టివ్యర్థాల తొలగింపుకు రూ.22 లక్షలు టెండర్ పిలవ గా ఈ పనుల నిమిత్తం 45.5 శాతం తక్కువ ధరకు టెండర్ దక్కించుకున్న హైదరాబాద్‌కు చెందిన సంస్థ, మట్టి వ్యర్థాల తొలగింపు పనులను ముమ్మరంగా ప్రారంభించింది. ఇక వారం రోజుల్లో వ్యర్థాల తొలగింపు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులు గడువు విధించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. భక్తులకు మరింత సౌకర్యంగా మారనున్న రోడ్డు విస్తరణ పనులు, వేములవాడ అభివృద్ధికి మరింత దోహదపడనున్నాయని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# కల్వర్ట్ పనుల్లో నాణ్యతలేమి

### గ్రామస్తుల ఆగ్రహం



**కోనరావుపేట(జనంసాక్షి):** కోనరావుపేట మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిలో కల్వర్టు నిర్మాణం పనుల్లో నాణ్యత కొరవడిందని ప్రజలు పనులను అడ్డుకున్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని పైపులు వేసిన తర్వాత కంకర సిమెంట్‌తో వేయాల్సి ఉండగా రాళ్లు, మట్టితో నింపుతున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు పరిశీంచి నాణ్యతతో పనులు చేపట్టేలా కాంట్రాక్టర్‌ను ఆదేశించాలని, పనులను నాణ్యతా పరిమాణాలతో చేపట్టాలని లేనిపక్షంలో నిర్మాణం జరిగిన కొన్ని రోజులకే కల్వర్టు పాడవుతుందని, దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంటనే కాంట్రాక్టర్‌తో మాట్లాడి నిర్మాణం పనులు నాణ్యతతో చేపట్టాలని గ్రామస్తులు కోరారు

## వినాయక చవితి ఉత్సవాలకు డీజే అనుమతులు లేవు



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 16 జనం సాక్షి...**రానున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంలో భాగంగా డీజేలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమ తులు లేవని స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని వినాయక మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై భార్గవ్ గౌడ్ మాట్లాడుతూ గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు,చిన్నపిల్లలు డీజే కాలుష్యం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని హైకోర్టు గమనించి రాష్ట్రవ్యాప్తంగా డీజేలకు అనుమతులు ఇవ్వకూడదని ఉత్తర్వులు జారీ చేసిందని ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. ఎవరైనా డీజే నిర్వహిస్తే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే గతంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు మాత్రమే అనుమతి ఉందని కొత్తగా వినాయక మండపాలు ఏర్పాటు చేస్తే ఎలాంటి అనుమతులు లేవని అన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**నాగిరెడ్డిపేట, ఆగష్టు 16 జనం సాక్షి...**మండలంలోని ఆయా గ్రామాల్లో,శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లల తల్లి తండ్రులు తమ చిన్నారులను గోపిక, శ్రీకృష్ణుడి వేషధారణలో ముస్తాబు చేసి వెన్న తినిపించి మైమరిచిపోయారు. పలు గ్రామాల్లో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా కోలాటం ఆటలు ఆడి పాటలు పాడారు. అలాగే ఉట్టి కొట్టే కార్యక్రమాలను కూడా నిర్వహించారు. దీంతో గ్రామాల్లో ఎటు చూసినా కృష్ణుడు, గోపికల వేషధారణలో కనిపించిన చిన్నారులతో పండగ వాతావరణం నెలకొంది. చిన్నారుల చే ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. కృష్ణుడు, గోపికల వేషధారణలో ఉన్న చిన్నారులు కోలాటం వేసి పాటలు పాడి ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, హిందూ సంఘాల ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రస్తుత అవసరం మేరకే రైతులు యూరియా కొనుగోలు చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఆగస్టు 15(జనంసాక్షి) :** ప్రస్తుత అవసరం మేరకే రైతులు యూరియా కొనుగోలు చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా పంపిణీ పై వ్యవసాయ అధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలని,ఈ అంశాన్ని మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఎట్టి పరిస్థితుల్లో యూరియాను ముందస్తుగా కొనుగోలు చేసే నిల్వ చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో యూరియా నిలువలు బాగా ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల పర్యటన సందర్భంగా రైతులకు తెలియజేయాలని, రైతులు భయభ్రాంతులకు గురై పెద్ద ఎత్తున బస్తాలు కొనకుండా రైతులను చైతన్య పర్చాలని అన్నారు. గ్రామాలలో ఒకే వ్యక్తి తరచుగా యూరియా కొనే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఇప్పటివరకు యూరియా అందని రైతుల వివరాలు సేకరించి వారికి యూరియా అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో కొంతమంది ఎరువుల డీలర్లు వారి బంధుమిత్రులకు యూరియాను ఎక్కువ మొత్తంలో అమ్ముతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, యూరియా విక్రయాలలో అక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్, మంథని వ్యవసాయ అధికారి బి.అంజని, ఏడీఎ కాంతా రావు, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 18న జిల్లాకు వస్తున్న రెజంగ్ల రజ్ కలశ యాత్రను విజయవంతం చేయాలి



**పెద్దపల్లి,ఆగస్టు 16(జనంసాక్షి) :** ఈనెల 18న పెద్దపల్లిలో చేరుకుంటున్న రెజంగ్ల రజ్ కలశ యాత్రను విజయవంతం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ అధ్యక్షతన యాదవ చారిటబుల్ ట్రస్ట్ కేంద్ర కార్యాలయంలో పత్రిక సమావేశంలో కోరారు. అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేణి రాజేందర్ యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తమ్మడబోయిన ఓదెల యాదవ్ మాట్లాడుతూ జాతీయ కమిటీ దేశవ్యాప్తంగా రెజంగ్ల రజ్ కలశ యాత్ర ఏప్రిల్ 13న బీహార్లో ప్రారంభమై వివిధ రాష్ట్రాలలో కొనసాగిస్తూ ఈనెల 9న తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశించడం జరిగిం దన్నారు. ఇట్టి యాత్ర 18న సోమ వారం ఉదయం 10 గంటలకు పెద్ద పల్లి జిల్లాలో ప్రవేశించి 11 గంటలకు పెద్దపల్లి జెండా చౌరస్తా నుండి యాత్రగా పెద్దపల్లి బస్టాండ్ వరకు కొనసాగుతుందని చెప్పారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న యాదవ కుల బాంధవ్రులు అందరూ పెద్దపల్లి జెండా చౌరస్తా చేరుకొని యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర్ మంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ చిలారపు పర్వతాలు యాదవ్, యువ జన విభాగం మాజీ జిల్లా అధ్యక్షుడు రాజం మహంత కృష్ణ యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, జిల్లా కార్యదర్శి ధారవేణి పోచం యాదవ్, ఆసరి రాయమల్లు యాదవ్, లింగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని ప్రతిమకు పూలమాల వేసి ప్రత్యేక పూజలు చేశారు.

## ఇటీవల మృతి చెందిన చంద్రయ్య కుటుంబానికి పరామర్శించిన



మల్కాజ్గిరి ఎంపీ హుజురాబాద్ మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్

**వీణవంక ఆగస్టు16 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని వల్లపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మారముల్లా కొమురయ్య తల్లిదండ్రులు చంద్రయ్య,లచ్చమ్మలు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా శనివారం ఆ కుటుంబాన్ని మల్కాజ్గిరి ఎంపీహుజురాబాద్ మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పరామర్శించి వారి మృతి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం మృతి చెందిన చంద్రయ్య,లచ్చమ్మల చిత్రపటానికి పూలమాలవేసి వారికి ఘన నివాళులు అర్పించి. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వల్బాపూర్ గ్రామంలో యాదవ కులస్తులు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించిన సందర్భంగా ఉట్టి కొట్టిన యువకులకు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ కార్యక్రమంలో పాల్గొని విజేతలకు వారి చేతులు మీద బహుమతి అందజేశారు. వారి వెంట నాయకులు మాడ గౌతంరెడ్డి,ఎనగంటి శ్రీనివాస్,పెద్ది మల్లారెడ్డి,దొమ్మేటి రాయమల్లు,ఎట్టెపు మహేష్, మతిన్,అఖిల్,కొలిపాక కొమురయ్య ,జూనుతుల లింగారెడ్డి, జూనుతుల రాజిరెడ్డి, బుర్ర కుమార్,తోపాటు నాయకులు కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 21 న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల మహా గర్జన

**○ఎస్సీ/ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయుల రిజర్వేషన్ ఫలాలను జీఓ 2 ద్వారా లాక్కుంటున్న ప్రభుత్వాలు**

**○ఎస్సీ/ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి**



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 16 (జనంసాక్షి) :**తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేసిన ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ (టిజి టిటిఎఫ్), రామచందర్ టీఈజీఏ, ఎన్.యాదగిరి (బిటిఎఫ్), కొంగల వెంకట్, (ఎస్సీ, ఎస్సీ, ఎస్టీ యూఎస్), వి.సురేష్ (టీ ఈ జి ఏ) ఎస్.హరి కిషన్ (టిటిఏ), డాక్టర్ బాబూరావు (ఎస్సీ,ఎస్టీ డాక్టర్ అసోసియేషన్ ), తులసీదాస్ గైక్వాడ్ (ఎస్సీ, ఎస్టీ సెక్రెట్రియేట్ సంఘం) వాసం నాగేశ్వరరావు (ఎటిఎఫ్) డాక్టర్.నరసింహ, బబిత కుమారి (పీటీఏ) మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పదోన్నతులలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయుల పదోన్నతుల్లో ఎడెక్వేసీ లెక్కింపులో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి జనరల్ రోస్టర్ లో వెళ్లిపోయిన ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఖ్యను ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్ కింద లెక్కించ కూడదు. కానీ రిజర్వేషన్ రోస్టర్ కింద లెక్కించి కళ్ళ ముందు ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ ఫలాలను రెండు దశాబ్దాలు గా అందకుండా ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని ఆరోపించారు. జిఓ 2 ద్వారా జనరల్ రోస్టర్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులను రిజర్వేషన్ రోస్టర్ లో లెక్కించి రెండు దశబ్దాలుగా వందల మందికి పదోన్నతులు రాకుండా ప్రభుత్వాలు మోసం చేస్తు వస్తున్నాయని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల పట్ల చట్టశుద్ధి ఉంటే జనరల్ రోస్టర్ ఉన్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులను ఎడెక్వేసీ కింద లెక్కించకూడదని, రిజర్వేషన్ రోస్టర్ లోనే ఎడక్వసీని చూసి ఎవరి వాటా వారికి ఇవ్వాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ పదోన్నతులలో కన్సిక్వాన్షియల్ సీనియారిటీ ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ చట్టాలకు ఆర్టికల్ 14,15,16 ఇంద్ర సహాని కేస్ తో ముడిపెట్టి ఏజెన్సీ గిరిజన హక్కులు లాక్కోవద్దని అన్నారు.ఏజెన్సీ చట్టాలకు లోబడి ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దామోదర్, అజ్మీరా వీరు నాయక్, రవీందర్, కృష్ణ మహారాజ్, ప్రేమకుమార్, రవీందర్, కేశపురం రమేష్ నాయక్, జాకబ్, విష్ణుమూర్తి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



### లేడీస్ హాస్టల్ దగ్గరలో చెట్లు పెరిగి ఉండడంతో

## వర్షానికి తీగలపై పడ్డ చెట్లు

**కామారెడ్డి లో అధిక వర్షం కారణంగా 15వ వార్డ్ లో విద్యుత్ కి అతరాయం**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (జనంసాక్షి)** లేడీస్ హాస్టల్ దగ్గర్లో చెట్లు పెరిగి ఉండడంతో వర్షానికి తీగలపై పడ్డ చెట్లు ఉదయానే ఉద్దేశంతో కామారెడ్డి లో అధిక వర్షపాతం కారణంగా 15వ వార్డు లో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని,వెంటనే స్పందించిన బీజేపీ 15వ వార్డ్ ఇంచార్జ్ సబ్బని ప్రవీణ్ ఈ సందర్భంగా సబ్బని ప్రవీణ్ మాట్లాడుతూ కామారెడ్డి లో అధిక వర్షం కారణంగా 15వ వార్డ్ లో విద్యుత్ కు అతరాయం కలిగిందని అలాగే లేడీస్ హాస్టల్ దగ్గరలో చెట్లు పెరిగి ఉండడంతో వర్షానికి తీగలపై పడి కాలనీ లో విద్యుత్ కి అంతరాయం కలగడం తో కామారెడ్డి ఎఇ ని సంప్రదించడంతో వారు సంబంధిత అధికారులతో 15వ వార్డ్ కి రావడం జరిగింది. ఇబ్బందికరంగా ఉన్న చెట్లను మరియు చెత్తను తొలగించి విద్యుత్ సమస్యను పరిష్కారించడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎఇ కి ధన్యవాదాలు తెలియచేసారు.

## వర్షపు నీరు నిల్వకుండా చూడాలి

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 16 (జనంసాక్షి) :** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది పడకుండా రోడ్లపై, ఖాళీ స్థలాల వద్ద వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాల సూచన నేపథ్యంలో రానున్న రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. వరద నీరు నిలిచే అవకాశం ఉన్న జిల్లాకేంద్రంలోని కట్టరాంపూర్ పరిధిలోని గౌతమినగర్, అలుగునూర్ చౌరస్తాలను శనివారం నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఎఫ్ (డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) సిబ్బందితో కలిసి పరిశీలించారు. గౌతమినగర్ లో డ్రైనేజీ లేక రోడ్డుపై, ఖాళీ స్థలాల్లో వరద చేరుతుంది. దీంతో భూముల యజమానులు అభ్యంతరం తెలుపగా ప్రజలకు , వాహనదారులకు ఇబ్బంది లేకుండా వరద వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాల వేళ నిత్యం అప్రమత్తంగా ఉంటూ.. నాలాలు శుభ్రం చేసి రోడ్లపై చెత్తాచెదారం లేకుండా చూడాలని పేర్కొన్నారు. మునిసిపల్, రెవిన్యూ, పోలీస్, ఆర్ అండ్ బి, విద్యుత్, పంచాయతీరాజ్ ఇరిగేషన్ శాఖ అధికారులు రానున్న రెండు రోజుల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమన్వయంతో వర్షాల వల్ల ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వారి వెంట మున్సిపల్ డీఈ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్, డీఆర్ఎఫ్ సిబ్బంది రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

### ఆర్ఎఫ్ సిఎల్ లో జరుగుతున్న అక్రమాలపై సిబిఐకి ఫిర్యాదు చేస్తా



**గోదావరిఖని, జనంసాక్షి :** తెలంగాణాలో యూరియా కొరత సృష్టించడానికి కేంద్రప్రభుత్వం కుట్ర పన్నుతుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా రామగుండం ఎరువుల కర్మాగారంను శనివారం సందర్శించారు. అమ్మోనియా ప్లాంట్ లో తరుచు సాంకేతిక లోపాలు తలెత్తున్నాయని, నాణ్యత లోపంతోనే అమ్మోనియా లీకేజ్ అవుతుందని, రామగుండం ప్రజలు అణుబాంబు క్రింద దినదిన గండంగా బ్రతుకుతున్నారని అన్నారు. నాసిరకం పైపు లైన్ తో యూరియా కొరత ఏర్పడుతుందన్నారు. రైతులు నాట్లు వేసి యూరియా కొరకు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పుటికి నాలుగుసార్లు షట్ డౌన్ చేసి యూరియా ఉత్పత్తికి ఆటకం కలిగిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణాకు 50 శాతం యూరియా ఇవ్వవలసి ఉండగా ఇప్పుటి వరకు యూరియా ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురిచేయటం సరైంది కాదన్నారు. వీర్లపల్లి గ్రామాన్ని తరలించాలని విజ్ఞప్తి చేసిన పట్టించుకోవటం లేదని, రామగుండం ఎరువుల కర్మాగారంలో జరుగుతున్న అవినీతిపై సిబిఐకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. రసాయనాలు ఎరువుల శాఖమంత్రిని కలిసి రామగుండం ఎరువుల కర్మగారంలో సమస్యలపై వివరించనున్నట్లు పేర్కొన్నారు. ఎరువుల కర్మాగారంలో సమస్యలపై సిఈఓ అలోక్ సింఘాలకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సెమిరెసిడెన్షియల్స్‌గా మార్చాలి

**డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సోమయ్య, టి. లింగారెడ్డి**



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 16 (జనం సాక్షి) :** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.సోమయ్య, ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డిటిఎఫ్) 15 వ వార్షిక కౌన్సిల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. సోమయ్య అధ్యక్షతన హైదరాబాద్ లోని టి. ఎన్.జి. ఓ సమావేశంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి హాజరైన కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి సోమయ్య, లింగారెడ్డి లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అన్నింటిని సెమిరెసిడెన్షియల్ మార్చి, విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం, పుష్టికరమైన మధ్యాహ్నబోజనం, సాయంత్రం స్నాక్స్, పాలు ఇచ్చి పాఠశాలలోనే హెూంవర్క్ చేపించిన అనంతరం విద్యార్థులను ఇంటికి పంపే విధానం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని కోరారు. అప్పుడు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలు మనుగడ సాగించే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రధాన స్రవంతి ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తూ, వాటికి బదులు గత ప్రభుత్వం కులాల వారిగా, మతాలవారీగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసినట్లే ప్రస్తుత ప్రభుత్వం కూడా ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ స్కూల్ల పేరిట నూతన పాఠశాలల ఏర్పాటు సరికాదని, ఈ చర్యల ద్వారా సామాజిక, ఆర్థిక అసమానతలు మరింత పెరిగే అవకాశం ఉంటుంద ొన్నారు. కావున అంతరాలను పెంచే వివిధ రకాల పాఠశాలలను కాకుండా అందరూ విద్యార్థులు కలసి చదువుకునే ఒకే రకమైన పాఠశాలలు ఏర్పాటు చేసి అందరికీ సమాన అవకాశాలు గల నాణ్యమైన విద్య అందించా లన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావలసిన ఐదు డి.ఎ లు వెంటనే విడుదల చేయాలని, 2023 జులై 1 వ తేది నుండి అమలయ్యే విధంగా పీఆర్సీ 40% ఫిట్మెంట్ తో అమలు చేయాలని, నెలల తరబడి పెండింగ్ లో ఉంటున్న ఆర్థిక బిల్లులు, పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల చేయాలని, ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి ఖాళీగా ఉన్న డిఇఓ, డిప్యూటీ డిఇఓ, ఎంఈఓ, డైట్ లెక్చరర్స్ పోస్టులు వెంటనే భర్తీ చేసి పర్యవేక్షణ వ్యవస్థ పటిష్టం చేయాలని కోరారు. కోర్టు కేసులను అధిగమించి ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియ వెంటనే చేపట్టాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మరియు ఇతర ఎస్ఎస్ఏ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలని, 29 రోజుల సమ్మె కాలానికి వేతనం చెల్లించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని గురుకుల, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్క రించాలని కోరారు. ఈ సమావేశం లో డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. శంతన్, వి. రాజిరెడ్డి, టి. శ్రీశైలం, వి.రేణుక, చాప కార్యదర్శులు బాబుదొర, రాష్ట్ర ఎం.సామ్యూల్, ఎస్.భాస్కర్, జె.రామస్వామి, ఎ. శ్రీనివాస్ రెడ్డి, బి.శ్యామ్, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎం.రఘుశంకర్ రెడ్డి, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి ఎం. ఎన్.కిష్టప్ప, ఆడిట్ కమిటీ కన్వీనర్ పి. ఈశ్వర్ రెడ్డి, సభ్యులు సంపాదకులు సీహెచ్ జ్వాల, జి.కళావతి, పి.సుదర్శన్ వెంకటేశ్వర్లు, బి.సదానందం, అధ్యాపక రెడ్డి, అకడమిక్ సెల్ కన్వీనర్ బి.రామకృష్ణ, సభ్యులు ఇప్ప రాంరెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి



# అనుక్షణం అప్రమత్తం

ఎవరు కూడా గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయకూడదని కలెక్టర్ సూచించారు. అంతకుముందు కలెక్టర్ నిజామాబాద్ నగరంలోని బోధన్ రోడ్ స్ట్రామ్ వాటర్ డ్రైనేజీలు పరిశీలించారు. అలాగే బోధన్ పట్టణంలోని షర్బతి కెనాల్, సరస్వతీ నగర్ ప్రాంతాలలో పర్యటించి, స్థానికంగా నెలకొని ఉన్న పరిస్థితులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. వార్డు ఆఫీసర్లు, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి, ఎలాంటి పరిస్థితులు తలెత్తినా సమర్థవంతంగా ఎదుర్కొనేలా సన్నద్ధంగా ఉండాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉంటున్న వారిని ఖాళీ చేయించాలని అన్నారు. ప్రమాదాలు జరిగిన తరువాత సహాయక చర్యలు చేపట్టడానికి బదులు, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడం ఎంతో శ్రేయస్కరమని అధికారులకు సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ శ్రీనివాస్, నిజామాబాద్ మున్సిపల్ ఈఈ మురళీ మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**ఐ.డీ.ఓ.సీ లో కంట్రోల్ రూమ్ తనిఖీ :**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కొనసాగుతున్న కంట్రోల్ రూమ్ ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రభావిత ప్రాంతాల నుండి ఏమైనా ఇబ్బందులు ఏర్పడినట్లు సమాచరం అందిన వెంటనే అధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు. వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తితే కలెక్టరేట్ లో కొనసాగుతున్న కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08462 – 220183 కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

## శిథిలావస్థకు చేరిన ఇళ్లను పరిశీలించిన సబ్ కలెక్టర్..

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: సబ్ కలెక్టర్

పెద్ద కొడప్గల్ ఆగస్టు 16 (జనంసాక్షి):

పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని శిథిలావస్థకు చేరిన ఇండ్లను శనివారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. తదనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో ఉండకూడదని, ఏమైనా ఇబ్బందులు వెంటనే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అధికారులకు ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ్, ఇన్చార్జి ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.



# చిన్న గాయమని చంపేశారు

**✧ఫ్రూడెన్స్ హాస్పిటల్ ఎదుట బంధువుల ధర్నా**

**✧మాఫియాకు ఈ హత్యలు షరమామూలే**



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 16 (జనంసాక్షి) :** నిజామాబాద్ పట్టణంలో హాస్పిటల్ మాఫియా చేతిలో మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి. అదే తరహాలో నగరంలోని ఫ్రూడెన్స్ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యంలో శనివారం రాత్రి ఒకరు మృతి చెందడం జరిగింది. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు నిజామాబాద్ నగరంలోని శ్రీనగర్ లో గల ప్రుడేన్స్ ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ఈ సంఘటన శనివారం రాత్రి జరిగింది. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. ఆర్మూర్ ప్రాంతానికి చెందిన మెడికల్ రిప్ గా పనిచేసే సాయికుమార్ (26) తన బంధువు హైదరాబాద్ నుండి వస్తున్నాడని కారులో అతనిని తీసుకురావడానికి వెళ్లి, తిరుగు ప్రయాణంలో బిక్నూర్ మండలం జంగంపల్లి వద్ద రోడ్డు ప్రమాదం బారిన పడ్డారు.అతనితో పాటు ప్రయాణిస్తున్న ఐదుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా సాయికుమార్ అనే వ్యక్తిని నిజామాబాద్ ప్రూడేన్స్ హాస్పటల్లో చేర్పించారు. అతని చేతికి కాలుకు గాయమైందని చెప్పి హాస్పిటల్ వర్గాలు చేర్చుకొని ట్రీట్మెంట్ ప్రారంభించారు. వైద్యం చేస్తుండగా సాయికుమార్ మరణించాడని తెలపడంతో బంధువులు ఒక విధంగా దిగ్భ్రాంతి చెంది హాస్పటల్ వర్గాలను నిలదీయగా సమాధానం చెప్పడానికి చాటేసినారు. ఈ విషయంలో మృతుడి బంధువులు, అతనితో పనిచేసే మెడికల్ రిప్రజెంటివ్ సంఘం సభ్యులు ఆసుపత్రి చేరుకొని ధర్నాకు దిగినారు. భాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సిఐటియు నాయకులు నూర్జహన్, కతారి రాములు మానవ హక్కుల సంఘం అధ్యక్షురాలు రషీదా బేగం, టిడిపి అధికార ప్రతినిధి పురుషోత్తం, తెలంగాణ మెడికల్ రిప్రజెంటీ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ తో పాటు మెడికల్ రిప్ లు పాల్గొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



**ఈ నెల 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని**

# విజయవంతం చేయాలి

**సర్దార్ సర్వాయి పాపన్న గీతా పారిశ్రామిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురాం గౌడ్..**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 13 (జనంసాక్షి) :** సర్దార్ సర్వాయి పాపన్న గీతా పారిశ్రామిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురాం గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బుర్ర పరశురాం గౌడ్ తో కలిసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూఈ నెల 18వ తేదీన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరువవపుటకు ప్రభుత్వం అధికారంగా చేపట్టిన కార్యక్రమానికి గౌడ కుల సంఘలతో పాటు బహుజనుల కుల సంఘులు (అన్ని కుల సంఘాలు) పాల్గోని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## వినాయక మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలి

**నిర్వాహకులకు డి.ఎస్.పి సూచన: సదాశివ నగర్ లో శాంతి కమిటీ సమావేశం**



**సదాశివనగర్ ఆగస్టు 16 (జనంసాక్షి)** వినాయక చవితి పండగ సందర్భంగా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాల వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్లో నమోదు చేసుకోవాలని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు పేర్కొన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా సదాశివనగర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో వినాయక మండపాల నిర్వాహకులు వివిధ శాఖల అధికారులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. వినాయక మండపాల ఏర్పాటు మరియు గణనాథుడు కొలువుదీరిన నుండి నిమజ్జనం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనల గురించి నిర్వాహకులకు ఆయన వివరించారు. మండపాల వద్ద నిర్వహించే ప్రత్యేక పూజలు, డిజె సౌండ్ , విద్యుత్ వినియోగం తదితర అంశాలపై ఆయన అధికారులకు నిర్వాహకులకు దిశా నిర్దేశం చేశారు. సదాశివ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ గణేష్ పండగ సందర్భంగా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా పండగ జరుపుకోవాలని కోరారు. ఎన్ని గ్రామాల్లో ఎన్ని వినాయక మండపాలు ఏర్పాటు చేస్తున్నారనే వివరాలను గ్రామపంచాయతీ కార్యాలయం పోలీస్ స్టేషన్లో నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్ కుమార్ ,ఎస్సై పుష్పరాజ్, సిద్దిక్, పోలీస్ సిబ్బంది, విద్యుత్ శాఖ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి : రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వైస్ రాజశేఖర్ రెడ్డి, మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి గా ఉన్నప్పుడు రైతు రుణమాఫీ చేస్తే ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఏక కాలంలో రైతులందరికి 2 లక్షల రూపాయల రుణమాఫీ చేశారని,గత ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేసుంటే ప్రస్తుత 2లక్షల పై ఉన్న వారికి కూడా రుణమాఫీ అయ్యేదని,గత ప్రభుత్వ అసమర్థత కారణంగా కొంత మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు.గతంలో వడగండ్ల వర్షం పడి పంట నష్టమైతే ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని,ప్రజా ప్రభుత్వం లో నష్ట పరిహారం చెల్లించడం జరిగిందన్నారు.

**- కేంద్ర ప్రభుత్వం చర్యల వల్లే యూరియా కొరత**

కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాల్సిన ఎరువుల వాటా పంపడం లేదని,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా తన మాన్ కి బాత్ కార్యక్రమంలో ఎకరానికి 1 బస్తా వాడాలని చెప్పారనీ కానీ కింది స్థాయి నాయకులు ఎరువులు ఏవి అంటున్నారని,వాళ్ళే కట్టడి చేస్తూ మళ్ళీ వాళ్ళే ఎరువులు ఏవి అంటున్నారన్నారు.జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఎరువుల ఇబ్బంది ఉన్న అధిగమించే ప్రయత్నం చేస్తామన్నారు.

రైతులను అడ్డు పెట్టుకొని కొందరు వ్యక్తిగత ఇమేజ్ పెంచుకోవాలని చూస్తున్నారని,రైతుల పేరుతో రాజకీయాలు చేయడం మానుకోవలన్నారు. యూరియాను కేంద్ర ప్రభుత్వం అనుకున్న దానికంటే తక్కువ సరఫరా చేయడం వల్ల ఇబ్బంది తలెత్తుతుందని అయినప్పటికీ అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఎక్కడ ఇబ్బంది లేకుండా చూస్తున్నారని,రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

**- మండల అభివృద్ధికి కృషి**

రాజకీయంగా జన్మనిచ్చిన చందుర్తి మండల అభివృద్ధికి కృషి చేస్తారని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలసి ఈ ప్రాంతంలో పలు అభివృద్ధి పనుల పై చర్చించడం జరిగిందన్నారు.చందుర్తి– మోత్కూరావుపేట రోడ్డు నిర్మాణానికి అనుమతులు వచ్చాయని ప్రస్తుతం 7 కోట్ల నిధులే ఉన్నాయని, మరో 10 కోట్లు నిధులు అవసరం ఉందని తెలిపారు.త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభం అవుతున్నాయన్నారు.రాజకీయాలకు అతీతంగా మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని,కేవలం ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయాలని ఎన్నికల అనంతరం అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. మూడు రోజుల క్రితం సాగు నీటి రంగం పై హైదరాబాద్ లో సాగునీటి ప్రాజెక్టుల పై సమావేశం ఏర్పాటు చేసి పలు ప్రాజెక్టులపై చర్చిండం జరిగిందన్నారు.ఆశిరెడ్డిపల్లి కొత్త చెరువు, సనుగుల ఎర్ర చెరువు పటేల్ చెరువులను కాల్వతో అనుసంధానం చేశారన్నారు.కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు లాగా ఎర్ర చేరువు పటేల్ చెరువును అభివృద్ధి చేసే అవకాశాలు పరిశీలిస్తున్నారన్నారు.తద్వారా మండలంలో భూగర్భ జలాలు పెరిగి రైతులకు సాగు,త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి,నాయకులు గొట్టె ప్రభాకర్, మ్యాకల గణేష్ దూది శ్రీనివాస్ రెడ్డి,కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.